# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## కాశ్మీర్ పహాల్గంలో జరిగిన ఉగ్రవాద దాడులను ఖండించండి..

- సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం..



4


# ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్‌కు ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపు

- పలువురు అభినందనలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ లోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కి ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపును పొందినట్లు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ కేసోజ్ భారత్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరం తో పాటు ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వరంగల్ నల్గొండ కృష్ణా జిల్లాలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించామని పేర్కొన్నారు. అందరికీ అతి తక్కువ ఫీజులు తో వైద్యం చేసినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అభినందిస్తూ ఐఎస్ఓ డైరెక్టర్ అభినందనలు తెలిపారని డాక్టర్ భరత్ బాబు తెలిపారు





CERTIFICATE

Prashanthi Super Speciality Hospital

ISO 9001:2015

This certificate is valid for the following scope of operations:

Providing Services of Medical Treatment and Health Care

Director



National Accreditation Board for Hospitals & Healthcare Providers

(Constituent Board of Quality Council of India)

SCOPE OF SERVICES

ENTRY LEVEL - HOSPITAL

Prashanthi Super Speciality Hospital

Clinical Services
- Anaesthesiology
- General Medicine
- General Surgery (Including Laparoscopic Surgery)
- Medical Gastroenterology
- Nephrology (Including Dialysis)
- Neurosurgery
- Orthopaedics Surgery (Including Joint Replacement)
- Urology

Diagnostic Services
- 2D Echo
- CT Scanning
- ECG
- EMG/EP
- Ultrasound
- X-Ray

Laboratory Services
- Clinical Bio-Chemistry
- Clinical Microbiology and Serology
- Clinical Pathology

Pharmacy

Transfusions Services
- Blood Transfusions Services

NABH

Dr. Atul Mohan Kochhar

Chief Executive Officer

.నాణ్యత నిజాయితీ నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్ భరత్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బసవయ్య చౌదరి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

3

- ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- బీజేపీ రాష్ట్ర నేత తాండ్ర వినోద్ రావు



## మామిడి పండ్ల రైతు బజార్ ప్రారంభించిన కలెక్టర్




2



## తెలంగాణ విజయ డెయిరీ పాడి రైతుల సమీక్షా సమావేశం

3

## విజయ డెయిరీ కేంద్రం ప్రారంభించిన తుమ్మల యుగంధర్, చైర్మన్ అమిత్ రెడ్డి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా పట్టణంలోని వి.డి.ఓ కాలనీ దగ్గర వెజిటబుల్ మార్కెట్ ప్రాంగణంలో విజయ తెలంగాణ డెయిరీ పార్లరు, చైర్మన్, గౌ.గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ మరియు ముఖ్య అతిధిగా గౌ. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తనయుడు తుమ్మల యుగందర్, పువ్వాడ దుర్గాప్రసాద్, డీసీసీ ప్రెసిడెంట్ మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మరియు నన్నపూనేని నరేందర్, కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభించి వినియోగ దారులకు అందుబాటులో నాణ్యమైన విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను అందించేలా విజయ డెయిరీ పార్లరును ఏర్పాటు చేయడం అభినందనీయమని తేలియజేయడమైనది. అదేవిధంగా త్వరలో పట్టణ ప్రాంతంలో మరికొన్ని విజయ డెయిరీ పార్లర్లు ఏర్పాటు కానున్నాయని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గౌ.గుత్తా అమిత్ రెడ్డి, డాక్టర్ తుమ్మలయుగంధర్ ఇద్దరు కలిసి ఖమ్మం డెయిరీ ప్లాంటులోని కంప్రెసర్, ప్యాకేజింగ్, కోల్డ్ రూమ్స్, బాయిలర్ ప్రాంతం పరిశీలించి ఉద్యోగులతో ప్లాంట్ గురించి అడిగి తెలుసుకున్నారు.

## పహాల్గాం మృతులకు సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

- ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి టియస్ యుటియఫ్



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం సమీపంలోని బైసరన్ వద్ద జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మృతులకు సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన యుటియఫ్ భవన్ నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్,పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ఆదుకోవాలని,క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలని కోరారు. పర్యాటకులపై ఈ విధంగా దాడికి తెగబడటం ప్రభుత్వ నిఘా వైఫల్యమని,టూరిస్టులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, అంతర్జాతీయంగా భారత ప్రతిష్టను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ర్యాలీ నందు టీఎస్ యుటిఎఫ్ నాయకులు నాగమల్లేశ్వరరావు, వెంకన్న, షమీ, రాంబాబు, పద్మ ,సురేష్, నాగేశ్వరరావు, ప్రసాద్, రమణ ,ఉద్దండు, శ్రీనివాసరావు, నవీన్, గురవయ్య, అరవింద్ తదితరులున్నారు.

# మామిడి పండ్ల రైతు బజార్ ప్రారంభించిన కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కార్బైడ్ రహిత మామిడి పండ్లు ఆరోగ్యానికి మేలునని, కార్బైడ్ తో మాగించిన పండ్లు తీసుకోవడం వలన ఆనారోగ్యానికి గురిఅవుతారని ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పక్కన రోటరీ నగర్ లో ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం యందు "మామిడి రైతులు బజార్" ను ఈ రోజు సాయంత్రం ప్రారంభించి ఈ విధంగా తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యాన శాఖ అధికారుల పర్యవేక్షణ లో స్టాల్ ల ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా మరియు నగర వాసులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా మామిడి రైతులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరినారు. మామిడి రైతులతో మాట్లాడిన కలెక్టర్ సాగు వివరాలను, సస్యరక్షణ చర్యలు, పండ్ల రవాణా, మార్కెటింగ్ తదితర వివరాలను అడిగి తెలుకున్నారు. అందుకే వారికి సరైన గిట్టుబాటు ధర రావడం కొరకు నేరుగా వారి పండ్లను అమ్ముకొనుటకు అవకాశం కల్పిచడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్, పట్టు పరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ ఎ.ముత్యాలు, ఉద్యాన %ఌ% పట్టు పరిశ్రమ అధికారులు అనిత శ్రీ, వేణు, నగేష్, విష్ణు, అపర్ణ, శ్రావణి, కామేశ్వర రావు, దేవా రాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో పహల్గామ్ మృతులకు నివాళి




**కొత్తగూడెం, ఏప్రిల్24(కెరటం న్యూస్)**

బద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో పహల్గామ్ పర్యటనలో వున్న ప్రజలపై ఉగ్రవాదులు పోలీస్ డ్రెస్ లలో వచ్చి నిమిషాల వ్యవదిలోనే 27 మందిని అతి దారుణంగా తుపాకులతో కాల్చి చంపేసి పారిపోయారు. ఇందులో ఎక్కువ శాంతం హిందువులు, ఒకరిద్దరు క్రైస్తవులు ఉన్నారు. మరణించిన కుటుంబాలను భారత ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి ఎక్సగ్రెషియా ప్రకటించాలని, ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. భారత దేశం ఉగ్రవాదరహిత దేశంగా, హిందూ , ముస్లిం , క్రిస్టియన్ అందరు సుఖ సంతోషాలతో, దేశం లో శాంతి సమాధానం వర్ధిల్లాలి అని, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతుల కుటుంబాలను దేవుడు ఆదరించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్ ఫెలోషిప్ నుండి ప్రెసిడెంట్ పాస్టర్. సమూయేల్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. విజయ్ కుమార్, సెక్రటరీ పాస్టర్ నాని మోజెస్, ట్రెజరర్ పాస్టర్ జెర్మీయా, సీనియర్ సేవకులు పాస్టర్. వి.సమూయేల్, పాస్టర్. నెహెమ్యా, పాస్టర్. వేణు గోపాల్, పాస్టర్. తిమోతి, సహోదరి సహోదరులు కలిసి ప్రార్థించి సంఘీభావం తెలపడం జరిగింది.

## కేంద్రం అధికారిక నిర్ణయం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు 67 టీఎంసీలు కేటాయిస్తూ కేంద్రం అధికారికంగా నిర్ణయం తీసుకుందని, దాంతోపాటు సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం ఈమెరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ద్వారా ఖమ్మం జిల్లాలోని వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఇప్పించి, వారిని ఒప్పించి అధికారిక అనుమతులు సాధించారని ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తం ను అభినందించారు. మంత్రి ఉత్తం ప్రయత్నం ద్వారా భవిష్యత్తులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బీడు భూములు సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. దశాబ్దాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం మూలంగా అధికారిక అనుమతులు సాధించడం అభినందనీయం అన్నారు.

## రుణాలు మంజూరు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రోటరీనగర్ లోని 10 మంది తోపుడు బండ్ల వీధి వ్యాపారులకు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చొరవతో ఎస్బిఐ వారి సహకారంతో వ్యాపార అభివృద్ధి కోసం 25 వేల రూపాయల చొప్పున రుణాల మంజూరి, వ్యాపార సౌకర్యం కొరకు సోలార్ లైట్స్ ని జిల్లా కలెక్టర్ చేతులమీదుగా గురువారం పంపిణి చేశారు.

# తెలంగాణ విజయ డెయిరీ పాడి రైతుల సమీక్షా సమావేశం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

విజయ డెయిరీ పాల కేంద్రం, పొన్నేకల్లు గ్రామంలో పాడి రైతులతో సమావేశం చేయనైనది. ఇట్టి సమావేశంలో పాడి రైతులు తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గౌ.గుత్తా అమిత్ రెడ్డి, విజయ డెయిరీ పాడి రైతుల అభివృద్ధికి తోడ్పాగా గేదె పాలకు ఇటీవల ధర ?5/- పెంచడంతో పాటు అన్ని విధాలా సహాయ సకరాలు అధించడం జరుగుతుంది అని తెలియజేశారు. దానికి పాడి రైతులు ఆనందం వ్యక్తం చేసినారు. అలాగే సొసైటీ రిజిస్ట్రేషన్ కోసం పాడి రైతులు తీర్మానించగా దీనికి చైర్మన్ అభినదించడం జరిగింది. ఖమ్మం జిల్లా పట్టణంలోని వి.డి.ఓ కాలనీ దగ్గర వెజిటబుల్ మార్కెట్ ప్రాంగణంలో విజయ తెలంగాణ డెయిరీ పార్లరు, చైర్మన్, గౌ.గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ మరియు ముఖ్య అతిథిగా గౌ. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తనయుడు తుమ్మల యుగేందర్, యువజన నాయకుడు పువ్వాడ దుర్గాప్రసాద్, డీసీసీ ప్రెసిడెంట్ మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మరియు నన్నపూనేని నరేందర్, కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభించి వినియోగదారులకు అందుబాటులో నాణ్యమైన విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను అందించేలా విజయ డెయిరీ పార్లరును ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేయడమైన ది. అదేవిధంగా త్వరలో పట్టణ ప్రాంతంలో



మరికొన్ని విజయ డెయిరీ పార్లర్లు ఏర్పాటు కానున్నాయని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గౌ.గుత్తా అమిత్ రెడ్డి, ఖమ్మం డెయిరీ ప్లాంటులోని కంప్రెసర్, ప్యాకేజిం గ్, కోల్డ్ రూమ్స్, బాయిలర్ ప్రాంతం పరిశీలించి ఉద్యోగులతో ప్లాంట్ గురించి అడిగి తెలుసుకున్నా రు. తదుపరి ఉపసంచాలకుల కార్యాలయ ప్రాంగ ణంలో పాడి రైతులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు, పాల ఉత్పత్తి దారులు, పాడి రైతులు వారి యొక్క సమస్యలు, విజయ డెయిరీ అభివృద్ధికి సహకరించే సూచనలు అడగగా దానికి పాడి రైతులు వివిధ అభిప్రాయాలు తెలియజేసా రు. తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గౌ గుత్తా అమిత్ రెడ్డి, పాడి రైతులను ఉద్దేశించి పాల బిల్లులు గత కొంత కాలంగా అలస్యమైనదీ కానీ ఇపుడు అలాంటి పరిస్థితి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాల బిల్లులు సకాలంలో ఆదిస్తున్నామని తెలియజేసారు. ఇందిరా మహిళా డెయిరీ వారు చైర్మన్ గారిని కలిసి తెలంగాణ విజయ డెయిరీకి గత సేకరణ కంటే ఇపుడు మహిళా సంఘాల ద్వారా గననియంగా సేకరణ చేసి విజయ డెయిరీకి పంపిస్తున్నామని.



తెలంగాణ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో మధిర నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు ఇంటికి రెండు గేదలను అందించనున్నారని తెలియజేసారు, దానికి చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ పాల సేకరణ మరియు అమ్మకాలు పట్టణ స్థాయిలోనే కాక గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరణ చేయుటకు గ్రామీణ ప్రాంత పాడి రైతులు చేయూతనివ్వాలని కోరడం జరిగింది తద్వారా విజయ డెయిరీ అభివృద్ధి మరియు పాడి రైతుల సంక్షేమ కోసం విజయ డెయిరీ కృషి చేస్తుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మధుసూదనరావు, జనరల్ మేనేజర్ (పి%డ%ఐ), హైదరాబాద్, న్యారిద్దీన్, అడిషనల్ డీ.ఆర్.డీ.ఓ , కోర్లకుంట్ల నాగేశ్వర రావు, చెర్మన్, క్యాటిల్ బ్రీడ్ అసోసియేషన్, ఖమ్మం. పి.మోహన్ మురళి,విజయ డెయిరీ, ఉప సంచాలకులు డెయిరీ మేనేజర్, మల్లు మురళీకృష్ణ. డెయిరీ ఇంజనీర్ నాగమణి. జూనియర్ హనుమంత్. సేల్స్ ఇన్చార్జ్ బి.కృష్ణ. పి.అనిత కుమారి, యస్.నాగశ్రీ. బి.శ్రీలత, పి.అప్పారావు. వి.మురళి కృష్ణ. బి.భాస్కర్ రావు. పాడి రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

- ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- బీజేపీ రాష్ట్ర నేత తాండ్ర వినోద్ రావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గం ప్రాంతంలో పర్యాటకులు మరియు హిందువులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపందల చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడిలో 28 మంది అమాయకుల ప్రాణాలు తీయడం తీవ్ర దిగ్భ్రాం తిని కలిగించిందని విచారణ వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కు భారత ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుం దని, ఇలాంటి సమయంలో భారతీయులంతా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఈ దాడులు చూస్తే మాటలు కూడా రావడం లేదని విచారణ వ్యక్తం చేశారు. ఇది టూరిస్ట్ ల పై జరిగిన దాడి కాదని యావత్ దేశంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఎవరు ఊహించని విధంగా భారత్ ప్రతీకారం ఉంటుందని ఉగ్రవాదం కోసం ఉపయోగిస్తున్న భూభాగాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేస్తుం దని, దాడి చేసిన ఉగ్రవాదులను వెతికి వెంటాడు తుందన్నారు. ఉగ్రవాదానికి మతం లేదని కుహ నా సెక్యులర్ మేధావులు పదేపదే మాట్లాడుతుం డడం దేనికి నిదర్శనమని వారిని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ దుష్కరకు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని భారత పౌరులు ఎవరు అధైర్య పడకుండా ఉగ్రవాదంపై ముక్తకంఠంతో ఏకం కావాలన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపుతుందని విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ హుటా హుటిన భారత్ చేరుకొని ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించ డం మోడీ గారికి ఈ దేశం పైన, ఈ దేశ ప్రజల పైన ఉన్నటువంటి ప్రేమను అర్థం చేసుకోవాల న్నారు. భారత ప్రధాని ప్రియతమ నరేంద్ర మోడీ గారు పాక్ కట్టడికి 5 కఠినమైన నిర్ణయాలు గత కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన సింధు జలాల



ఒప్పందం నిలుపుదల, అలాగే వాగా అట్టారీ చెక్ పోస్ట్ మూసివేత, పాక్ పౌరులకు వీసాలు రద్దు, దేశంలోని పాకిస్తానీలు ఈదేశం వదిలి వెళ్లిపోవడానికి 48 గంటల సమయం, పాకిస్తాన్ దౌత్యవేత్తల బహిష్కరణ, హై కమిషన్లో దౌత్య సిబ్బంది కుదింపు, వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదులకు ఆవాసం కలిపిస్తున్నటువంటి పాకిస్తాన్ కు గట్టి బుద్ది చెప్పారని, రాబోయే కాలంలో ఎవరైనా ఈ దేశం పై దాడి చేయాలన్న ఆలోచన రాకుండా చేసే ఖఠిన నిర్ణయాలు మోడీ గారు తీసుకుంటున్నారని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు.

# యస్.బి.ఐ.టి.లో నేడు జాతీయ స్థాయి ఆరోహన్ టెక్నికల్ సింపోజియం

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

నేడు తేదీన ఆరోహన్ 2025 పేరుతో యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియంను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా యస్.బి.ఐ.టి విద్యార్థులతో పాటు ఖమ్మం జిల్లాలోని ఇతర విద్యార్థులకు సాంకేతిక పోటీలైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్, స్లైడ్ డెక్, కోడింగ్ క్లబ్, టెక్నికల్ క్విజ్తో పాటు ట్రేజర్




హంట్, ఫ్రేమ్స్, స్నాప్ షాట్ మొదలగు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్ ప్రదర్శన కూడా ఏర్పాటుచేసారని తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయటానికి, వారు సాంకేతిక అవగాహన పెంపొందించుకోవటానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

# భూ భారతి సర్వేలో లైసెన్సుడ్ సర్వేయర్లకు ఉపాధి కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షులు జీ వరప్రసాద్ డిమాండ్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భూ భారతి సర్వే కోసం ప్రభుత్వ లైసెన్సు కలిగిన ల్యాండ్ సర్వేయర్స్ కు ఉపాధి అవకాశాలు కల్పించాలని లైసెన్స్ సర్వేయర్ నూతన కమిటీ తీర్మానం చేసింది. గురువారం ఖమ్మం అంబేద్కర్ భవనంలో జరిగిన నూతన కమిటీ సమావేశంలో భూభారతి చట్టం ఎల్ వో లైసెన్సులు కలిగిన సర్వేయర్స్ కు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.ఈనెల 28న హైదరాబాదులో జరిగే లైసెన్సుడ్ సర్వేయర్స్ రాష్ట్ర స్థాయి సమావేశంలో పలు తీర్మానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ తెలిపారు. అనంతరం నూతన కమిటీ కమిటీ ఎన్నుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లైసెన్స్ సర్వేయర్ నూతన జిల్లా అధ్యక్షుడిగా బొడ్డుపల్లి హరికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ :అంబటి మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా దండు భాస్కరరావు, సభ్యులుగా భద్రయ్య గుమ్మడి శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు ,హేమంత్, వీరబాబు ,రవితేజ ,కృష్ణరావు ,గోపాల చారి జగన్మోహన్ ప్రసాద్ ,నాగరాజు, వెంకటేశ్వరరావు, ఎన్నుకున్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి: మాజీ ఎంపీ నామ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



వరంగల్, ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనంగా జరిపేలా అందరూ కృషి చేయాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సభలో బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు పాల్గొని తెలంగాణ ప్రజలకు భవిష్యత్ దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని నామ తెలిపారు. కొత్త ఆలోచనలు, ప్రజా సమస్యలపై సమగ్ర పరిష్కార మార్గాలను ఈ సభలో కేసీఆర్ వెల్లడించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి నాడు రాష్ట్రానికి తీసుకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు నూతన తెలంగాణకు నాంది పలికినట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. బస్సులు, ఇతర వాహనాల ద్వారా ప్రజలను తరలించేలా ఏర్పాట్లు ఆయా నియోజకవర్గ ఇంచార్జిల ఆధ్వర్యంలో చురుకుగా కొనసాగుతున్నాయి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోన్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా గత రెండు దశాబ్దాల విజయాలను ప్రజల ముందుంచే ప్రసక్తి ఉందని ఆయన పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు అంతా ఈ సభకు హాజరవ్వాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని ఒక ఉద్యమంగా భావించి, నిండు హృదయంతో ప్రతి కార్యకర్త ఈ సభ విజయానికి తన వంతు భాగస్వామ్యం అందించాలన్నారు. ఇది ఒక సాధారణ సభ కాదు, తెలంగాణ ప్రజల భవిష్యత్ కు దారి చూపించే వేదికగా నిలుస్తుందన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిని మాజీ ఎంపీ శ్రీ నామ నాగేశ్వరరావు గారు తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ దారుణ ఘటన యావత్ దేశ ప్రజల్ని కలచివేసింది, విషాదంలో ముంచిం దన్నారు. ఈ దాడి దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడిగా అభివర్ణించారు. పర్యాటకులపై ఇలాంటి పాశవిక చర్యలు మానవత్వానికి మచ్చలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి త్వరితంగా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దేశ భద్రతను దెబ్బతీయాలన్న ఉగ్రవాదుల కుట్రలు ఎన్నిసార్లు చేసినా, భారత ప్రజల ఐక్యతను, మన సైనిక బలాన్ని తలదన్నలేవని నామ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై భారత్ ప్రభుత్వం కఠిన వైఖరితో అవలంబించాలని కోరుతూ... ఈ దాడికి బాధ్యులైన ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత భద్రతా బలగాలు ఎప్పటికప్పుడు దేశాన్ని కాపాడడంలో చేస్తున్న త్యాగాలను కొనియాడారు. ఇలాంటి ఘటనలు దేశ సమగ్రతకు, శాంతికి విఘాతం కలిగించాలనే ఉద్దేశంతో జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

## న్యాయవాద వృత్తికి వన్నె తెచ్చిన మున్నూరు కాపు బిడ్డలకు సత్కారం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మున్నూరు కాపు కుటుంబం నుండి న్యాయవాద వృత్తిలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన మేకల నవీన్ మరియు స్పోర్ట్స్ & కల్చరల్ సెక్రటరీ మరియు రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కెవివి లక్ష్మీలకు మున్నూరు కాపు జిల్లా నాయకులు నరాల కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక వి గ్రాండ్ హోటల్ నందు జరిగిన అభినందన సన్మాన సత్కారం.. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ శెట్టి రంగారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, జిల్లా మహిళా అధ్యక్షు-కార్యదర్శులు శ్రీమతి పగడాల మంజుల- పసుపులేటి లక్ష్మీ, జిల్లా ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, నగర అధ్యక్షుడు మదూరి పూర్ణచంద్రరావు,జి శ్రీదేవి,కె శివ కుమారి,గుండ్లపల్లి శేషగిరిరావు సముద్రాల శ్రీనివాసరావు, సంపట నరసింహరావు,తాళ్లూరి సోమయ్య, కుమ్మరికుంట్ల వీరన్న, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు హాజరయిన సందర్భంగా వీరి ముగ్గురికి సంఘం తరపున సన్మానం చేసి అభినందించటం జరిగింది. అనంతరం ఇంటర్ మొదటి సంవత్సరము ఫలితాలలో 470 కి గాను 468 మార్కులు సాధించిన తాళ్లూరి నాగతేజకు సత్కారం చేసి అభినందించటం జరిగింది.

# కాశ్మీర్ పహాల్గంలో జరిగిన ఉగ్రవాద దాడులను ఖండించండి..

- **సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం..**

**కొత్తగూడెం, ఏప్రిల్24(కెరటం న్యూస్)**

కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండించాలని కోరుతూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడుతూ కాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్యని దీన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని,ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఉగ్రవాద దాడిలో కాశ్మీర్ లోని పర్యాటకులు 27 మంది



మృతి చెందారని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. మతం పేరుతో ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిని క్షమించరాదని కఠినంగా శిక్షించాలని అన్నారు. జరిగిన సంఘటనకు కొంతమంది మతోన్మాదులు మతం రంగు పులిమి ప్రజల మధ్య ఐక్యతను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఉగ్రవాదులను అడ్డుకొని తమ ప్రాణాలను అర్పించిన యువకుడు ముస్లిం అని చనిపోయిన వారిలో హిందువులతోపాటు క్రైస్తవులు ముస్లింలు కూడా ఉన్నారని వారందరూ భారతీయులు అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. ఏ మత ఉన్మాదమైన దేశానికి ప్రపంచానికి ప్రమాదమని వారు పేర్కొన్నారు.. సంఘటన జరిగిన ప్రాంతంలో మిలటరీ బలగాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కేంద్ర నిఘా సంస్థలు ఉగ్రవాద దాడులు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించిన ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం సరైనది కాదు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కోరాడ శ్రీనివాస్ కనక శ్రీ,స్. డి ఫిరోజ్, డి రాఘవయ్య, సిహెచ్ మాధవరావు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలను కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా విజయం సాధించిన వేజండ్ల సాయి కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఈ రోజు ఉదయం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని,మరియు రాయల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు తీసుకొంటున్న జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఈ సందర్భంగా జిల్లా



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడిన వెజండ్ల సాయి కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినారు వారు మాట్లాడుతూ.. జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని, యువతను



రాజకీయాలలోకి తీసుకురావాలని మా మద్దతు యూత్ కాంగ్రెస్ కు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర %వాజ% సెల్ కన్వీనర్ దర్గీ చెన్నారావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, యిజ్జగాని సత్యం, క్రాంతి, బెజ్జం గంగాధర్,రామకృష్ణ, జిల్లా మైనారిటీ కార్యదర్శి షఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గెజిటెడ్ ఉద్యోగులు ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల సాధనకై టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో ఖమ్మం లో ఐడీఓసీ నుండి జరిగే మోటార్ బైక్ ర్యాలీ మరియు టీఎన్జీఓస్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగే ఉద్యోగ సదస్సును జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ.. గురువారం సాయంత్రం 5 గంటలకు సన్నాహక సమావేశం టీ.జీ.వో భవనం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల జేఏసీ పోస్టర్ ను టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మహిళా గెజిటెడ్ అధ్యక్షురాలు శ్రీమతి ఉషాశ్రీ కార్యదర్శి, పి. సుధారాణి, విజయ్ కుమారి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూరంపల్లి రాంబాబు జెల్లి, పుష్పరాజ్, డాక్టర్ హరీష్ శంకర్ నాయక్, జహీరుద్దీన్ ఎండ్. తాజుద్దీన్ అల్లు విజయ్ మోదుగు వెంకట్, యాకయ్య టీఎన్జీవో జిల్లా నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, జైపాల్, శ్రీధర్ సింగ్, రుక్మారావు, కోణార్, వీరన్న, పాపాలాల్ టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని రేపు జరగబోవు బైక్ ర్యాలీని మరియు ఉద్యోగుల సదస్సుని ప్రతి గెజిటెడ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగుల హక్కుల సాధనకై జరుగుతున్న బైక్ ర్యాలీ మరియుఉద్యోగుల సదస్సు జయప్రదం చేయవలసిందిగా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ పిలుపునివ్వడం జరిగింది.

## ఘనంగా భరత నాట్య వేడుకలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో కైరలీ అకాడమీ వారి 9వ వార్షికోత్సవ వేడుకలు పిల్లలు, తల్లితండ్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పిల్లలచే చేపట్టిన భరతనాట్య సంగీత కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమము నందు హార్వెస్ట్ టెండర్ రూట్స్ స్కూల్ విద్యార్థిని చిరంజీవి రాచకొండ నిధి శ్రీ నందన చే భరతనాట్య నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది.

# పెహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం

- అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి
- జమ్ము-కాశ్మీర్ ప్రజలకు భారత పౌరసమాజం అండగా ఉంటుంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




కొత్తగూడెం,ఏప్రిల్24 (కెరటం న్యూస్ ప్రతినిధి)

జమ్ము-కాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కందిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మిచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్ఫ్యు, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు సభకు... కదలాలి అందరూ...

- లింగాల కమల్ రాజు

ముదిగొండ, కెరటం న్యూస్

ఏప్రిల్ నెల 27వ తారీకు వరంగల్ ఎలకతుర్తి క్రాస్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారి ఆధ్వర్యంలో ముదిగొండ లో సమావేశం నిర్వహించిన పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో ముదిగొండ



బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ స్వామినేని హరిప్రసాద్, రైతు నాయకులు పోట్ల ప్రసాద్, కార్యదర్శి గడ్డం



వెంకట్, తోట ధర్మ, బిక్షం, కోటి అనంత రాములు, మల్లేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై ఆ కుటుంబానికి ప్రత్యేక శ్రద్ధ....

- తాత అడుగుజాడల్లో మనవరాలు.....





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

పద్మశ్రీ వనజీవి రామయ్య దశదినకర్మ సందర్భంగా మూడువేల మొక్కలు, జ్యూట్ బ్యాగులు అందించిన బొడ్డుపల్లి రమేష్ గౌతమి దంపతులు మూడువేల పండ్ల మొక్కలతోపాటు జూడ్ బ్యాగులను పద్మశ్రీ మన జీవి రామయ్య మనవరాలు బొడ్డుపల్లి గౌతమి రమేష్ అందించారు. ఇటీవల పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మృతి చెందగా ఆయన దశాదినకర్మను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మనవరాలు బొడ్డుపల్లి గౌతమి రమేష్ తాత పర్యావరణహితంపై చూపిన శ్రద్ధను కొనసాగింపుగా మూడువేల జ్యూట్ బ్యాగులను, పండ్ల పూల మొక్కలను అక్కడికి వచ్చిన వారికి అందించారు. దశాదినకర్మకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఆ మొక్కలను తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు. పర్యావరణంపై ఆ కుటుంబానికి ఉన్న శ్రద్ధను కొనియాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ ప్రముఖులు అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.